జీవనఘోష

యామినీ సరస్వతి

మనిషి జీవించటానికో వృత్తి కావాలి.

వృత్తి ఒక్కోసారి ప్రవృత్తిపై ఆధారపడి వుంటుంది. మరోసారి మనః ప్రవృత్తికి సరిపోకున్నా జీవనంకోసం ఏదో ఒక వృత్తిని చేపట్టవలసి వుంటుంది. మనిషి బ్రతకడానికి వృత్తి ఆలంబనం. ఉద్యోగం, వ్యవసాయం, వ్యాపారం యివన్నీ వృత్తికి పర్యాయ పదాలే। అయితే ఒక్కో వృత్తికి గౌరవం వుంటుంది. రత్నాల వ్యాపారికున్న గౌరవం వంటచెరుకు అమ్ముకునేవారికి వుండదు. కానయితే డిగ్నిటీ ఆఫ్ లేబర్ దృష్ట్యా పారిశ్రామికుడు, పాకివాడూ ఒకటే.

కానీ కొన్ని వ్యాపారాలు సమాజానికి ఎంత అవసరమయినా అవి అభిశప్తాలే। అవి అందరికీ అవసరమే అయినా ప్రతి వాళ్లూ దాన్ని అసహ్యించుకుంటారు. మేదరి సుంకన్న చేసే వ్యాపారం అలాటిది. అది వాడి కులవృత్తి లాటిది. వాడు చిన్నప్పుడు సోమరిపోతై తనవాళ్లలాగా వృత్తి విద్య నేర్చుకోలేదు. చదువూ అబ్బలేదు. బుట్టలు, చాపలు, విసనకర్రలు లాటివి వాడికి అల్లటం రాలేదు. రికామిగా తిరిగి తిరికి ఆఖరికి ఓ అమ్మాయిని పెళ్లిచేసుకున్నాక వాడికి తనలో లోపమేమిటో తెలిసొచ్చింది.

దాంతో వాడు ఆలోచించింది తన కాపరాన్ని దగ్గర్లో వున్న టౌన్‌కి మార్చేడు. అక్కడే తన వృత్తిని ఏర్పరచుకున్నాడు. మాంస విక్రయం అసహ్యం కాదు. కానీ సుంకన్న చేపట్టిన వృత్తి మాత్రం వళ్లు జలదరింపచేస్తుంది. అలా అని ఎవరికీ అది అవసరం కాదనలేం. ప్రతి వ్యక్తికీ ఎప్పుడో ఒకప్పుడు సుంకన్నతో, వాడి పనితో అవసరం రాకపోదు. ఇంతకీ వాడు చేసేది ఏడుకట్ల సవారీ తయారీ। అంటే ఇంకేం లేదు రేడీమేడ్‌గా 'పాడె'లు తయారుచేసి అమ్మటం.

'ఈ వూళ్లో రెండు లక్షల మంది జనం వున్నారు. రోజూ ఒకరో యిద్దరో చావకుండా వుండరు. మనిషి పోయినాక

పాడెక్కటెలకు. పెట్టుకోక తప్పదు. అప్పటి కప్పుడు కట్టుకోటం కష్టం. కష్టమే కాదు బాధ! కొత్త వెదుర్లు తేవాలి. వాటిని నరకాలి. శాస్త్ర ప్రకారంగా కట్టాలి. బంధువులు—తల్లో, తండ్రో, అన్నో, తమ్ముడో, భార్యో, భర్తో పోయిన దుఃఖంలో ఏడుస్తూ కూచుంటారా? ఈ పాడెకడుతూ కూర్చుంటారా?

అందుకని యిది రెడీమేడ్‌గా వుంటే మన ముఖాన పదిరూపాయలు పడేసి కొనుక్కు వెళతారు! రోజూ అడవికి వెళ్లి వెదుళ్లు కొట్టుకరావచ్చు. ఎంత! బస్సులో వెళితే గంట ప్రయాణం. పొద్దున్న పోతే మధ్యాన్నానికి రావచ్చు. రోజుకి రెండు జతలు చెయ్యొచ్చు. పది రూపాయలు ఖర్చు పోయినా, మనకు దాదాపు ముప్పై మిగులుతాయి! దీన్ని ఎవరూ బేరం చెయ్యరు. చెప్పిన ధరకు కొనుక్కు పోతారు!

టౌనుకి పోయేముందు భార్యకి వివరంగా చెప్పాడు సుంకన్న. వాడి మాటల్లో నిజాన్ని గుర్తించింది సుంకమ్మ. దానికి మొగుడి బీకారీగా తిరుగుతూ కుటుంబంలో, తన వాళ్ళల్లో వ్యర్థుడుగా వుండటం బాధగా వుంది. పైగా టౌను కాపరం అంటే దానికీ వుత్సాహంగా వుంది. సినిమాలు చూడొచ్చు! హోటళ్లో బుద్ధిపుట్టినపుడు కోరిన తిండి తినొచ్చు. డబ్బుకి చూసుకోకపోతే టౌన్లో ఎంతయినా సుఖం వుంది అనుకుంది సుంకమ్మ.

అందుకే అందరూ ఎంత వారించినా వినకుండా భర్తతో టౌన్ చేరి కాపరం పెట్టింది. సింగు రంగా అంటూ కులాసాగా కాపరం సాగిపోతుంది.

సుంకన్న అంచనా తప్పు కాలేదు. రోజుకి ఒకటో రెండో అనుకున్నవి వాడికి ఒక్కోరోజు అయిదారు కర్చయ్యేవి. వాడి దృష్టిలో అదృష్టం కలిసొచ్చి, కలరా వస్తే ఇంకా ఎక్కువే ఖర్చయ్యేవి. వారంలో ఏదయినా ఒక రోజు ఖర్చు కాకున్నా ఆ లోటు పూడేట్టుగా మరో రోజు ఖర్చయ్యేది. వాడు రోజూ కొండకు వెళ్లి వెదుళ్లు తెచ్చేవాడు. మధ్యాహ్నానికల్లా వాటిని తయారు చేసేవాడు. సాయంకాలం అంతా విశ్రాంతి. జల్సాగా నాటుసారా కొట్టేసి భార్యతో చిలకాగోరింకల్లాగా గడిపేవాడు.

అయితే వాడికి కొత్తలో యీ వ్యాపారం జోరుగా సాగినా అప్పటికే టౌన్‌చేరిన వాడి కులస్తులు అంతదాకా విసనకర్రలు, బుట్టలు, చేటలు అల్లి బ్రతికేవాళ్లు వీడికి పోటీగా తయారయ్యారు. అయినా వీడికి తిండికి లోటు జరగలేదు.

* * *

వారం రోజులైంది.

ఒక్కటైనా అమ్ముడు పోలేదు. ఈ

వారం రోజులుగా రోజూ అడవికి బస్సులో వెళ్లి వెదుళ్లు తెచ్చి వాటిని తయారు చేస్తూనే వున్నాడు. దాదాపు ముప్పై నలభై 'పాడెలు' తయారు చేశాడు.

వాటిని అలా చూసినప్పుడల్లా వాడికి గుండెల్లో జల్లుమంటోంది ఇప్పుడు. 'వారమైంది! ఒక్కటి కూడా ఖర్చు కాలేదు!' విసురుగా నిరాశగా అన్నాడు వాటివైపు చూస్తూ.

సుంకమ్మ బదులు చెప్పలేదు.

'ఇంత టౌన్లో ఎవడూ చావలేదా?'

'ఏమో! చస్తే ఎందుకు రారు?'

'అదేం మాటలే! మన అంగడేనా వుండేది. ఇంత వూళ్లో ఎవరూ యిన్ని రోజులుగా చావటం లేదంటే చిత్రంగా వుండదూ! ఎక్కడో కొనుక్కుపోతుంటారు!'

సుంకమ్మ ఏమీ అనలేదు.

'గంజయినా చేసినావా?'

'గంజెందుకులే! అన్నం వండినా! మనింటికి నాలుగిళ్ల వతల సెట్టి గారుండలే! వాళ్లంగడిలో బియ్యం బాకీ తెచ్చినా! రేపిస్తానని చెప్పినా?'

'రేపెట్లా యిస్తావే?'

'దేవుడి దయ! మన అదృష్టం! ఒక్కటి ఖర్చయినా ఆ అప్పు తీరిపోతుంది!'

నిట్టూర్చాడు సుంకన్న 'ప్చ్! సుంకీ! ఊరి నిండా డాక్టర్లేనే! ఎట్లాంటి జబ్బుకయినా మందిస్తున్నారు. బాగుచేస్తున్నారు. డబ్బులు గుంజుతున్నారు. వాళ్లు బాగుపడుతున్నారు!"

'మనోళ్లట్లో దుమ్ము కొడతన్నారు. దేశంలో జనం పెరిగిపోతన్నారు. తిండి సాలంటలా! బట్ట ల్సాలటంలా! పిల్లలు కనద్దు అనకపోతే చచ్చే జనాన్ని సావనివ్వకూడదూ! దరిద్రం తీరిపోద్ది. ఎక్కడ సూసినా ఆస్పత్రులు! డాక్టర్లు! ఏందో! అంతా యిసిత్రం యవ్వారం!'

'ఈ మాట గవర్నమెంటుకు ఎవరు చెప్తారు? చెప్పినా వాళ్లింటారా? ఇంతే ఓట్లు పడొద్దూ?'

'సర్లే! ఈ యవ్వారం యిప్పట్లో తెగదు. అన్నం తిందువు కాని రా!'

నిరాశగా లేచాడు సుంకన్న.

* * *

మరి రెండు రోజులు గడిచాయి. ఈ రెండు రోజులూ స్టాకు పెరగటమే కానీ ఒక్క శాల్తీకూడా పోకపోవడంతో ఒక్కటి కూడా ఖర్చు కాలేదు. రెండు రోజుల క్రితం తెచ్చిన అప్పు సరకులు అయిపోయాయి. పైగా అడవికి వెళ్లటానికి మరో నాలుగయిదు రూపాయలు ఎదురింట్లో అప్పు తేవలసివచ్చింది.

'ఛ! ఛ! పాడు మనషులు! లోకంలో పాపం రోజురోజుకి పెరుగుతుంది. అందుకే మనషులంతా బాగున్నారు. పుణ్యాత్ములయితే గదా మంచాన పడకుండా పోవడానికి. అవతలి వీధిలో పౌరతమయ్య భార్య జబ్బుతో వుంది. ఒక్కనాడా? ఒక్క నెలా? ఒక్క యాడాదా? రెండేండ్లయింది? మంచంలో వున్న మనిషి మంచంలోనే వుంది. చావదు. బతకదు.

నిన్న గొరగొర మంటోందని అంతా గొల్లుమన్నారు. అయ్యగారు కూడా నన్ను ఎచ్చరించినారు. ఎన్నాళ్లని అలా బరువు మోస్తారు. వాళ్లకీ విసుగొచ్చింది. అయితేనేం? ఈయాల పొద్దున్నించీ కళ్లు తెరిచి, మాట్లాడి తిండి తింటందట!'

'ఏం చేస్తాం మన కర్మ!'

'ఎట్టనే బతికేది?'

'నేనూ విసనకర్రలు అల్లి తీసుపోయినా! మన యాపారం దెలుసు కాబట్టి ఎవరూ కొనలా! వాటయా తీసుకోలా! ఏం జేస్తాం

నిట్టూర్చాడు సుంకన్న 'ఇదిగో సుంకీ! నాకు పిచ్చిరేగిపోతుంది. ఎక్కడన్నా దొంగతనంచేద్దామా అనిపిస్తోంది!'

'అయ్యయ్యో! ఎంత పాడుమాటన్నావు? దొంగతనమా? ఛ! ఛ! మనకేం కర్మ! మనం కష్టపడుతున్నాం. బతుకుతున్నాం. కష్టం చేయలేని దొంగనాయళ్లు ఆ పని చేయాలి! మనమా?' అసహ్యం అంతా సుంకి ముఖంలో మాటల్లో కనిపించింది.

సుంకన్న మాటాళ్లేదు. "ఒసే!" అన్నాడు హఠాత్తుగా ఏదో తోచినట్టై.

'ఏం?'

'ఎవరినన్నా సంపేస్తేనో!'

'ఛ! ఛ! నీకు ఆకల్తో బుద్ధి పోయినట్టుంది. మన కడుపు కోసం యితర్లని చంపాల్నా? భగవంతుడిచ్చిన పాణాన్ని తీసే హక్కు నీకెక్కడిది? ఎవరి కర్మ ఎట్టా వుంటదో! మన మెందుకు పానం దీసి పాపం గట్టుకోవాల! ఇయ్యాల కాకుంటే రేపు సస్తారు ఎవరో ఒకరు! ఇంత వూరుంది! ఎవరో చావక పోతారా! మనకు గిరాకీ రాదా? అంత వరకూ ఓపిక పడదాం. అప్పో సప్పో చేసి బతుకుతుందాం! అయినా నీ బుద్ధి ఏందిట్టా మారిపోతంది?'

కిక్కురుమన్లేదు సుంకన్న. సుంకమ్మ బజారుకు వెళ్ళి సరుకులు అప్పుదెచ్చి ఆ రోజు గడిపింది

* * *

మరో రెండు రోజులు గడిచాయి. ఒక్కటీ ఖర్చు కాలేదు. సుంకన్నలో నిరాశ ఎక్కువైంది. స్టాకువైపు దిగాలుగా చూస్తూ వుండిపోయాడు. సుంకమ్మ మాత్రం ఆశతో అప్పులు చేస్తోంది తను తింటూ భర్తకి వండిపెడుతోంది

ఆ రాత్రి వర్షం పట్టుకుంది. నింగీ నేలా ఏకమయ్యేట్టుగా కురిసింది. తెల్లగా తెల్లారినా ఆ ముసురు విడవలేదు. సుంకన్న అడవికి పోలేదు. అలా నాలుగు రోజులు గడిచాయి. అప్పుచేయటం. పగల్లా యింటిముందు దిగాలుగా కూర్చోవటం సుంకమ్మ తెచ్చింది తినటం. సాయంకాలం యీ బాధ మరిచేందుకు అప్పుగా సారా తాగటం వెచ్చగా పడుకోవటం.

సుంకన్నకి ధైర్యం చెపుతున్నా పదిహేను రోజులుగా అప్పుచేస్తూ సంసారాన్ని లాక్కొస్తోన్న సుంకమ్మకీ భయంగానే వుంది. 'ఈ నూర్రూపాయల అప్పు తీరటం ఎట్లా? వరదొచ్చినట్టుగా అవి ఖర్చయితే తప్ప ఈ గండం గడిచేదెట్లా? ఏ కలరానో వస్తేతప్ప ఈ కరువు తీరదు!' భర్త పక్కలో ముడుచుక పడుకుని అనుకుంది.

దిగులుతో ఆలోచనలతో ఎప్పుడో

నిద్రలోకి జారిపోయింది. తెల్లగా తెల్లారేవరకూ మెళకువ రాలేదు.

బయటికిరాగానే వీధివీధంతా కలవర పడుతున్నట్టుగా అనిపించి పక్కింటి పుల్లమ్మని అడిగింది 'ఏమిటక్కా? అంతా అంత అయిదిగా వున్నారు?'

'నీకు తెల్దా! వీధి చివర్లో ఎంకట సామికి కలరా తగిలింది. వూర్లో బాగా నేదంట! వానలొచ్చినయ్ గదా! కలరా తగులుకుంటే యిడసదు, జాగర్త గుండాల. నానొకం తినకూడదు. సద్దీ బొద్దీ పారెయ్యాల. తినకూడ్దు!' భయం భయంగా చెప్పింది పుల్లమ్మ.

ఆ మాటలు వినగానే ఒళ్లంతా జలదరించినట్టయింది. వెన్నెముక గుండా చలి నరనరాన వ్యాపించినట్టయింది. భయం నరం ఇంజక్షన్ చేసినట్టుగా కమ్ముకుంది 'రాత్రి తను అనుకుంది తెల్లారేవగానే అది తమ వీధిలోనే కనిపించింది. తనెంత చెడుగా ఆలోచించింది!'

'ఏమిటే?' బయటికి వచ్చి అడిగాడు సుంకన్న.

'వెంకటస్వామికి కలరా తగిలిందట!'

'ఏడుకొండలవాడా! నువ్వెంత మంచి వాడివి. గిరాకీ తగిలించు నాయనా!' చప్పున మొక్కేడు సుంకన్న.

'ఛ! ఛ! ఏం మనిషివి? ఎంకట స్వామి బంగారంలాంటి మనిషి! మన అవసరంకోసం ఆయన చావు కోరుకుంటామా? పాపం ఆయన భార్య బాలింత. లేకలేక కొడుకు పుట్టినాడు. భగవంతుడా! ఆయన్ని కాపాడు! పాడు మనిషి! ఎంత మాటన్నాడు! స్వామీ! మా తప్పు కాయి! ఆయనకు బాగుచెయ్!' నిర్మలమైన మనస్సుతో ప్రార్థించింది సుంకమ్మ.

సుంకన్న దిమ్మెరపోయి చూశాడు భార్యవైపు. వాడికి ఆమె మనస్సు అర్థంకాలేదు.

* * *

దేవతల దయో, వెంకటస్వామి అదృష్టమో, ఆయన భార్యా, లేకలేక కలిగిన కొడుకుచేసుకున్న పూర్వజన్మ పుణ్యమో సుంకన్న నిస్వార్థంగా చేసిన ప్రార్థనా ఫలితమో వెంకటస్వామి కలరాగండం గట్టెక్కాడు.

అక్కడా అక్కడా ఒకటో రెండో శాల్తీలు బాల్చీ తన్నేసినా ఆ గిరాకీ సుంకన్నకి రాలేదు.

ఏ బాధ అయినా కొత్తలో కలిగించినంత వ్యధ, కొంత అలవాటుపడ్డాక కలిగించలేదు. ఈ మూడు వారాలుగా అలవాటుపడిన సుంకన్నకి యీ కష్టం అలవాటైపోయింది.

అప్పుచేసుకుంటూ భార్య తెచ్చిపెడుతోన్న తిండితో కాలం గడిపేస్తున్నాడు సుంకన్న.

ఆ రోజు వెంకటస్వామి భార్య సుంకమ్మని పిలిచి పాయసం, చిత్రాన్నం, అన్నం, పప్పు, గారెలు పెట్టియిచ్చింది.

'సుంకమ్మా! అయ్యగారు దేవుని దయ వల్ల గండం గట్టెక్కినాడు. ఈ రోజు వేంకటేశ్వరస్వామికి చేసుకున్నాం. మీరూ తినండి!'

సుంకమ్మ ముఖం వికసించింది. చాలా రోజుగా మంచి తిండి తినని భర్త ముఖం గుర్తుకివచ్చింది. సంబరంగా తీసుక పోయి భర్తకు పెట్టింది. ఆ రాత్రికి, మరురోజు ఉదయంకూడా తిన్నారు.

సుంకన్నకి గిరాకి మాత్రం తగ్గలేదు.

* * *

సాయంకాలం సారా అంగటినుంచి నేరుగా యింటికివచ్చాడు సుంకన్న. వాడికి కడుపులో ఏదో గందరగోళంగా వుంది. ఇంటికి రాగానే వెదురుమంచానికి అడ్డంపడ్డాడు. ఇల్లంతా గిర్రున తిరుగుతున్నట్టుగా వుంది. కళ్లు బైర్లుకమ్ముతున్నాయి. 'సుంకీ' బలహీనంగా కేకేశాడు.

'ఏమిటి?' దిగాలుగా బయటికి వచ్చింది సుంకమ్మ.

'నా కెల్లాగో వుందే' అంటూ వుండగానే భళ్లున కక్కుకున్నాడు. వెంట వెంటనే రెండుసార్లు వమనమయింది.

'నానాకం తిని వుంటావు. వద్దన్నా నాటుసారా తాగివుంటావు. నీకిదేం పోయే కాలమో!' విసుక్కుంది.

అంతలో విరోచనమూ అయింది. పంచె మార్చింది.

మరోసారి వాంతికి అయింది.

'ఇదో నీళ్లు పుక్కిలించు'

నీళ్లు పుక్కిలిస్తూ వుండగానే విరోచనం అయింది.

'అజీర్ణమేమో!'

సుంకన్న బదులు చెప్పలేదు. వాడికి చాలా బలహీనంగా వుంది. వాళ్లు తేలిపోతున్నాయి. కళ్లు మూసుకపోతున్నాయి. మరోసారి వమనం అయింది.

సుంకమ్మకి భయంవేసింది. మరోసారి వమనమూ, విరేచనం కాగానే 'ఏమయ్యోయ్! ఇది అజీరణం లాగా లేదు. డాక్టర్ దగ్గరికి పోదాం పద!' విపరీతమయిన దుర్గంధం కడుపులో దేవుతూ వుండగా అంది సుంకమ్మ.

సుంకన్న బలహీనంగా చూశాడు భార్యవైపు.

కేకలువేసింది సుంకమ్మ. ఇరుగు పొరుగు జతయ్యారు. ఆ స్థితి, ఆ వాంతులు, ఆ విరేచనాలు, ఆ దుర్వాసనా గమనించగానే 'కలరానేమో!' అంది పుల్లమ్మ.

అ మాటలకి అంతా వులికిపడ్డారు.

గొల్లుమంది సుంకమ్మ.

ఒక్కతే భర్తను గుర్రపుబండిలో వేసుకుని బయలుదేరింది. ప్రభుత్వం ఆసుపత్రిలో చేర్చేసరికే వాడి పరిస్థితి ఘోరంగా వుంది. చేర్చిన గంటకంతా ప్రాణంపోయింది.

వెంటనే శవాన్ని అప్పగించారు సుంకమ్మకి.

నిద్రలోకి జారిపోయింది. తెల్లగా తెల్లారేవరకూ మెళకువ రాలేదు.

బయటికిరాగానే వీధివిధంతా కలవర పడుతున్నట్టుగా అనిపించి పక్కింటి పుల్లమ్మని అడిగింది 'ఏమిటక్కా? అంతా అంత అయిదిగా వున్నారు?'

'నీకు తెల్దా! వీధి చివర్లో ఎంకట సామికి కలరా తగిలింది. వూర్లో బాగా నేదంట! వానలొచ్చినయ్ గదా! కలరా తగులుకుంటే యిడసదు, జాగర్త గుండాల. నానొకం తినకూడదు. సద్దీ బొద్దీ పారెయ్యాల. తినకూడ్దు!' భయం భయంగా చెప్పింది పుల్లమ్మ.

ఆ మాటలు వినగానే ఒళ్లంతా జలద రించినట్టయింది. వెన్నెముక గుండా చలి నరనరాన వ్యాపించినట్టయింది. భయం నరం ఇంజక్షన్ చేసినట్టుగా కమ్ము కుంది 'రాత్రి తను అనుకుంది తెల్లారేవ గానే అది తమ వీధిలోనే కనిపిం చింది. తనెంత చెడుగా ఆలోచించింది!'

'ఏమిటే?' బయటికి వచ్చి అడిగాడు సుంకన్న.

'వెంకటస్వామికి కలరా తగిలిందట!'

'ఏడుకొండలవాడా! నువ్వెంత మంచి వాడివి. గిరాకీ తగిలించు నాయనా!' చప్పున మొక్కేడు సుంకన్న.

'ఛ! ఛ! ఏం మనిషివి? ఎంకట స్వామి బంగారంలాంటి మనిషి! మన అవసరంకోసం ఆయన • చావు కోరు కుంటామా? పాపం ఆయన భార్య బాలింత. లేకలేక కొడుకు పుట్టినాడు. భగవంతుడా! ఆయన్ని కాపాడు! పాడు మనిషి! ఎంత మాటన్నాడు! స్వామీ! మా తప్పు కాయి! ఆయనకు బాగుచెయ్!' నిర్మలమైన మనస్సుతో ప్రార్థించింది సుంకమ్మ.

సుంకన్న దివ్వెరపోయి చూశాడు భార్యవైపు. వాడికి ఆమె మనస్సు అర్థంకాలేదు.

* * *

దేవతల దయో, వెంకటస్వామి అదృ ష్టమో, ఆయన భార్యా, లేకలేక కలిగిన కొడుకుచేసుకున్న పూర్వజన్మ పుణ్యమో సుంకన్న నిస్వార్థంగా చేసిన ప్రార్థనా ఫలితమో వెంకటస్వామి కలరాగండం గట్టెక్కాడు.

అక్కడా అక్కడా ఒకటో రెండో శాల్తీలు బాల్చీ తన్నేసినా ఆ గిరాకీ సుంకన్నకి రాలేదు.

ఏ బాధ అయినా కొత్తలో కలిగించి నంత వ్యథ, కొంత అలవాటుపడ్డాక కలి గించలేదు. ఈ మూడు వారాలుగా అల వాటుపడిన సుంకన్నకి యీ కష్టం అలవాటైపోయింది.

అప్పుచేసుకుంటూ భార్య తెచ్చిపెడు తోన్న తిండితో కాలం గడిపేస్తున్నాడు సుంకన్న.

ఆ రోజు వెంకటస్వామి భార్య సుంకమ్మని పిలిచి పాయసం, చిత్రాన్నం, అన్నం, పప్పు, కూరలు పెట్టియిచ్చింది.

'సుంకమ్మా ! అయ్యగారు దేవుని దయ వల్ల గండం గట్టెక్కినాడు. ఈ రోజు వేంకటేశ్వరస్వామికి చేసుకున్నాం. మీరూ తినండి !'

సుంకమ్మ ముఖం వికసించింది. చాలా రోజుగా మంచి తిండి తినని భర్తముఖం గుర్తుకివచ్చింది. సంబరంగా తీసుక పోయి భర్తకు పెట్టింది. ఆ రాత్రికి, మరురోజు ఉదయంకూడా తిన్నారు.

సుంకన్నకి గిరాకి మాత్రం తగ్గలేదు.

* * *

సాయంకాలం సారా అంగటినుంచి నేరుగా యింటికివచ్చాడు సుంకన్న. వాడికి కడుపులో ఏదో గందరగోళంగా వుంది. ఇంటికి రాగానే వెదురుమంచానికి అడ్డంపడ్డాడు. ఇల్లంతా గిర్రున తిరుగుతున్నట్టుగా వుంది. కళ్లు బైర్లుకమ్ముతున్నాయి. 'సుంకీ' బలహీనంగా కేకేశాడు.

'ఏమిటి?' దిగాలుగా బయటికి వచ్చింది సుంకమ్మ.

'నా కెల్లాగో వుందే' అంటూ వుండగానే భళ్లున కక్కుకున్నాడు. వెంట వెంటనే రెండుసార్లు వమనమయింది.

'నానాకం తిని వుంటావు. వద్దన్నా నాటుసారా తాగివుంటావు. నీకిదేం పోయే కాలమో !' విసుక్కుంది.

అంతలో విరోచనమూ అయింది. పంచె మార్చింది.

మరోసారి వాంతికి అయింది.

'ఇదో నీళ్లు పుక్కిలించు !'

నీళ్లు పుక్కిలిస్తూ వుండగానే విరోచనం అయింది.

'అజీర్ణమేమో !'

సుంకన్న బదులు చెప్పలేదు. వాడికి చాలా బలహీనంగా వుంది. కాళ్లు తేలిపోతున్నాయి. కళ్లు మూసుకపోతున్నాయి. మరోసారి వమనం అయింది.

సుంకమ్మకి భయంవేసింది. మరోసారి వమనమూ, విరేచనం కాగానే 'ఏమయ్యోయ్ ! ఇది అజీరణం లాగా లేదు. డాక్టర్ దగ్గరికి పోదాం పద !' విపరీతమయిన దుర్గంధం కడుపులో దేవుతూ వుండగా అంది సుంకమ్మ.

సుంకన్న బలహీనంగా చూశాడు భార్యవైపు.

కేకలువేసింది సుంకమ్మ. ఇరుగు పొరుగు జతయ్యారు. ఆ స్థితి, ఆ వాంతులు, ఆ విరేచనాలు, ఆ దుర్వాసనా గమనించగానే 'కలరానేమో !' అంది పుల్లమ్మ.

ఆ మాటలకి అంతా వులికిపడ్డారు.

గొల్లుమంది సుంకమ్మ.

ఒక్కతే భర్తను గుర్రపుబండిలో వేసుకుని బయలుదేరింది. ప్రభుత్వం ఆసుపత్రిలో చేర్చేసరికే వాడి పరిస్థితి ఘోరంగా వుంది. చేర్చిన గంటకంతా ప్రాణంపోయింది.

వెంటనే శవాన్ని అప్పగించారు సుంకమ్మకి.



జట్కాలో యింటికి చేర్చారు.

కులస్తులు అంతా గుమిగూడి దుఃఖి స్తోన్న సుంకమ్మకి చెప్పి తర్వాత కార్యక్రమానికి పూనుకున్నారు.

సుంకన్న స్వయంగా తయారుచేసుకున్న పాడెమీదే వాడిని బిగించికట్టారు.

'పది పదిహేను రోజులుగా ఒక్కటీ ఖర్చుకాలేదు. ఆఖరికి వాడి పాడెకట్టె వాడికే ఉపయోగపడింది.' ఎవరో అన్నారు.

సుంకమ్మ గుండెల్లో దేవినట్టయింది. భర్త ఆవేదన, ఆరాటం గుర్తుకివచ్చింది.

'ముదనష్టపు వ్యాపారం! ఈ మృతనష్టం వ్యాపారం యిక నా కొద్దు. ఇది వాడితోనే పూర్తిగా తగలబడిపోనీ. ఊరికి మంచి కోరుకోవాల. రోజూ ఎవరో ఒకరు చనిపోవాలా అని ఆశతో, ఎవరైనా చనిపోవాలని దురాశతో ఎదురు చూడటం నీచం- పాపం. అందరూ బాగుండాలని కోరుకోవాల. ఇదేం యాపారం? ఇక యిది నా కొద్దు. కాయకష్టం చేసుక బతుకుతా! ఇవన్నీ వీడితోనే తగలబడిపోనీ!' అనుకుంది.

భర్త యీ పదిహేను రోజులుగా తయారుచేసిన పాడెకట్టెలన్నీ స్మశానానికి చేర్చింది సుంకమ్మ. భర్త శవంతో పాటే వాటినీ తగలేసింది. తగలబడుతున్న శవాన్ని చూసి గొల్లున ఏడ్చి మూర్చబోయింది సుంకమ్మ.